# మ్యూచువల్ ఫండ్స్ గైడ్




Sriniwaas

మ్యూచువల్ ఫండ్స్ అంటే ఏమిటి ?
వాటిలో ఏవిధంగా ఇన్వెస్ట్ చేయాలో తెలియచెప్పే పుస్తకం

మ్యూచవల్ ఫండ్స్ అంటే ఏమిటి?
వాటిలో ఏవిధంగా ఇన్వెస్ట్ చేయాలో తెలియ చెప్పే పుస్తకం

# మ్యూచవల్ ఫండ్స్ గైడ్


**By**
**Sriniwaas**
***(Stock Market Technical Analyst, Financial Advisor)***



ప్రచురణ :

**స్వాతి బుక్ హౌస్**

28–22–20, రహిమాన్ వీధి, అరండల్ పేట,

విజయవాడ – 520 002.

సెల్ : 98480 82432

Author
Sriniwaas

ksriniwaas@gmail.com

ముద్రణ :

ఫిబ్రవరి -2012

కవర్‌పేజి డిజైనర్:

వై. కిశోర్ బాబు

టైప్ సెట్టింగ్ :

**ముద్రికా గ్రాఫిక్స్**

ప్రచురణ హక్కులు :

**స్వాతి బుక్ హౌస్**

28-22-20, రహిమాన్ వీధి, అరండల్ పేట,

విజయవాడ - 520 002.

# ముందు మాట

చాలా మందికి ఆర్థికంగా ఎదగాలి అనే ఆలోచన ఉంటుంది. దాని కోసం వారి ఇన్వెస్ట్‌మెంట్‌లో కొంత భాగం స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేయాలి అనుకుంటే దానిపై పూర్తి అవగాహన ఉండాలి. అంతే కాకుండా సమయం కూడా కేటాయించగలగాలి. ఎవరికయితే స్టాక్ మార్కెట్ పై పూర్తి అవగాహన ఉండదో, అదే విధంగా సమయం కేటాయించలేరో అలాంటి వారికి మ్యుచవల్ ఫండ్స్ చాలా బాగా ఉపయోగపడుతాయి. మీకు ఈ పుస్తకంలో అసలు మ్యుచవల్ ఫండ్ అంటే ఏమిటి? అవి ఏ విధంగా ఏర్పడ్డాయి. మ్యుచవల్ ఫండ్స్‌లో ఎలాంటి పథకాలు అందుబాటులో ఉన్నాయి? ఏ పథకాలలో ఇన్వెస్ట్ చేస్తే ఎలాంటి లాభాలు వస్తాయి? సిప్ అంటే ఏమిటి? క్రమం తప్పకుండా సిప్‌లో దీర్ఘకాలం ఇన్వెస్ట్ చేయడం వలన ఏవిధమైన అద్భుత లాభాలు కలుగుతాయో వివరించడం జరిగినది. మీరు ఈ పుస్తకం చదవడం వలన మ్యుచవల్ ఫండ్స్ పై పూర్తి అవగాహన కలుగుతుంది అనడంలో ఎలాంటి సందేహం అవసరం లేదు. నేను ఈ పుస్తకం వ్రాయడంలో ప్రోత్సాహం అందించిన స్వాతి బుక్ హౌస్ రవి కుమార్ గారికి, సహకారం అందించిన నా శ్రీమతికి, నా కుమారుడికి ప్రత్యేక ధన్యవాదములు. నేను చేసిన ఈ ప్రయత్నం ఎంత వరకు విజయవంతమైనదో తెలియచేస్తే సంతోషిస్తాను. . Sriniwaas.

# విషయసూచిక


1. మ్యుచవల్ ఫండ్ పరిచయం.............................................. 1
2. మ్యుచవల్ ఫండ్ ప్రయోజనాలు.......................................... 5
3. ఇండియాలో మ్యుచవల్ ఫండ్ చరిత్ర .................................. 7
4. మొదటి దశ ................................................................. 8
5. రెండవ దశ.................................................................. 8
6. మూడవ దశ ................................................................ 9
7. నాలుగవ దశ .............................................................. 9
8. మ్యుచవల్ ఫండ్ ఏ విధంగా ఏర్పడ్డాయి?............................ 11
9. మ్యుచవల్ ఫండ్ నిర్మాణ క్రమం ....................................... 14
10. స్పాన్సర్ ................................................................. 15
11. ట్రస్టీ .................................................................... 15
12. AMC ..................................................................... 16
13. R & T ................................................................... 17
14. కస్టోడియన్స్ ........................................................... 18
15. DP ....................................................................... 18
16. డిస్ట్రిబ్యుటర్స్ ......................................................... 19
17. సెబీ...................................................................... 19
18. RBI ..................................................................... 20
19. AMFI ................................................................... 20
20. మ్యుచవల్ ఫండ్ రకాలు ............................................... 21
21. ఒపెన్ ఎండెడ్ పథకాలు ............................................... 21
22. క్లోజ్ ఎండెడ్ పథకాలు ................................................ 23
23. ఇంట్రవెల్ పథకాలు .................................................... 24
24. మ్యుచవల్ పండ్ రకాలు లక్ష్యం పరంగా ............................. 24
25. ఈక్విటీ ఫండ్స్ .......................................................... 25
26. అగ్రెసివ్ గ్రోత్ ఫండ్స్.................................................... 26
27. గ్రోత్ ఫండ్స్ .............................................................. 27
28. ఈక్విటీ ఇన్కమ్ లేదా డివిడెండ్ యిల్డ్ ఫండ్స్ ........................ 27
29. డైవర్సిఫైడ్ ఈక్విటీ ఫండ్స్ .............................................. 27

30. ఈక్విటీ ఇండెక్స్ ఫండ్స్ ........ 28
31. వాల్యూ ఫండ్స్ ........ 31
32. సెక్టార్ ఫండ్స్........ 31
33. మిడ్ క్యాప్ / స్మాల్ క్యాప్ ఈక్విటీ ఫండ్స్........ 32
34. ఆప్షన్ ఇన్‌కమ్ ఫండ్స్ ........ 33
35. మనీ మార్కెట్ ఫండ్స్ / లిక్విడ్ ఫండ్స్........ 33
36. హైబ్రిడ్ ఫండ్స్ ........ 33
37. బాలన్స్‌డ్ ఫండ్స్ ........ 34
38. గ్రోత్ మరియు ఇన్‌కమ్ ఫండ్స్ ........ 34
39. అసెట్ అలోకేషన్ ఫండ్స్........ 35
40. డెట్ ఫండ్స్ / ఇన్‌కమ్ ఫండ్స్ ........ 35
41. డెట్ ఫండ్స్ ఇన్వెస్ట్ చేయు సాధనాలు ........ 36
42. గిల్ట్ ఫండ్స్........ 37
43. ఇతర రకాల ఫండ్స్ ........ 37
44. ఫండ్ ఆఫ్ ఫండ్స్........ 37
45. ETF ........ 38
46. ELSS ........ 38
47. కాపిటల్ ప్రొటక్షన్ ఫండ్ ........ 41
48. చిల్డ్రన్ బెనిఫిట్ ఫండ్........ 41
49. నెట్ అసెట్ వాల్యూ ........ 42
50. మ్యుచవల్ ఫండ్స్ ఎక్కడ కొనాలి ? ........ 43
51. ఇన్వెస్ట్మెంట్ కొరకు ఫండ్స్ ఏవిధంగా ఎన్నుకోవాలి?........ 43
52. KYC ........ 48
53. మ్యుచవల్ ఫండ్స్‌లో గుర్తుంచుకోవాల్సిన విషయాలు ........ 49
54. సిస్టామేటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్ (సిప్) ........ 51
55. సిస్టామేటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్ లాభాలు ........ 55
56. సిస్టామేటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్ పై అపోహలు........ 67
57. వాల్యూ అవరేజింగ్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్ ........ 70
58. సిప్ మరియు విప్‌కి మధ్య గల తేడా........ 71

59. మంత్లీ ఇన్‌కమ్ ప్లాన్స్ ........................................ 72
60. సిస్టామేటిక్ విత్ డ్రాయాల్ ప్లాన్ .............................. 73
61. ఫిక్సుడ్ మెట్యూరిటీ ప్లాన్ ........................................ 74
62. NFO అంటే ఏమిటి ? ............................................. 75
63. ఈక్విటీ ఫండ్స్ మరియు షేర్ల మధ్య గల తేడా ...................... 76
64. మ్యూచవల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయడం మంచిదా? లేక షేర్లలో
ఇన్వెస్ట్ చేయడం మంచిదా? ............................................ 77
65. మ్యూచవల్ ఫండ్స్ డివిడెండ్ ........................................ 77
66. ఎన్ని మ్యూచవల్ ఫండ్స్ పథకాలలో ఇన్వెస్ట్ చేయాలి? ................ 78
67. ఫండ్స్ రేటింగ్ .................................................... 79
68. తక్కువ NAV మరియు ఎక్కువ NAV గల మ్యూచవల్ ఫండ్స్
పథకాలలో ఏది మంచిది? ................................................ 81
69. మ్యూచవల్ ఫండ్స్ కొరకు డిమ్యాట్ ఖాతా తెరవాలా? ................ 82
70. పిల్లల కోసం ప్రత్యేకమైన ఫండ్స్ ...................................... 84
71. మ్యూచవల్ ఫండ్స్ పథకాలలో ఏ ఆప్షన్ మంచిది? ..................... 87
72. ఒక మ్యూచవల్ ఫండ్ పథకంలో డివిడెండ్ ఆప్షన్ మరియు
గ్రోత్ ఆప్షన్‌ల NAV తేడా ఉంటే ఏ ఆప్షన్ మంచిది? ..................... 89
73. మ్యూచవల్ ఫండ్స్‌లో గుర్తుంచుకోవాల్సిన విషయాలు ................. 90
74. మ్యూచవల్ ఫండ్స్ పై టాక్సులు ........................................ 94
75. Indexation అంటే ఏమిటో చూద్దాం .................................. 98
76. మ్యూచవల్ ఫండ్స్‌లో బంగారం ఏ విధంగా కొనాలి? ................ 105
77. మ్యూచవల్ ఫండ్స్‌లో తరుచుగా వాడే పదాలు ........................ 106
78. మ్యూచవల్ ఫండ్స్ పథకాలు రిస్కు, రిటర్న్ మరియు కాల పరిమితి
ఆధారంగా విభజన ................................................... 111
79. మ్యూచవల్ ఫండ్స్ లిస్టు .............................................. 113
80. 5 స్టార్ ఫండ్స్ ........................................................ 115
81. బెస్ట్ చిల్డ్రన్స్ ఫండ్స్ ................................................ 121
82. గోల్డ్ ETFs ........................................................... 121
83. బెస్ట్ ELSS ఫండ్స్ .................................................. 122

# మ్యూచవల్ ఫండ్స్ పరిచయం

రేపటి జీవనం ఎలాంటి ఒడిదొడుకులులేకుండా సాగాలంటే భవిష్యత్తులో వచ్చే ఆదాయం కోసం మనం సంపాదించిన సంపదలో మన ఖర్చులు పోగా మిగిలిన సంపదను పెట్టుబడిగా పెట్టి మరింత సంపదను పొందడమే పెట్టుబడి ఒక్క ముఖ్య ఉద్దేశం. ఈ పెట్టుబడి అనునది మనం స్థిరాస్తి, బ్యాంకు డిపాజిట్లు, వడ్డీ ఆదాయం, అద్దె ఆదాయం, షేర్స్, మ్యూచువల్ ఫండ్స్, బాండ్స్, సేవింగ్ సర్టిఫికేట్లు, వివిధ పోస్ట్ ఆఫీసు పథకాలు, బంగారం మొదలగు వాటిలో పెడతాం.

మన పెట్టుబడి ఒక్క ముఖ్య ఉద్దేశం సంపద సృష్టించడం, దానితో పిల్లల కళాశాల ఫీజులు, పెళ్ళిల్లు, సెలవులలో సరదాగా గడపడం, మంచి జీవన ప్రమాణానికి, రిటైర్మెంట్ తర్వాత జీవితం సాఫీగా జరుగుటకు, మీ అనంతరం ఈ సంపద మీ తరాల వారికి చేర్చటం. ఈ పెట్టుబడి వల్ల వచ్చే రాబడి పెరుగుతున్న ద్రవ్యోల్బణం కంటే అధికంగా ఉండాలి. ఎప్పుడైనా సరే సంపదను కాపాడటం మరియు దానిని అభివృద్ధి చేయడం అనేది ఒక్క కళ.

స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి వల్ల మీరు మిగితా వాటిలో పొందిన రాబడి కంటే అధిక రాబడి పొందగలరు. కాని దీనికి మీకు స్టాక్ మార్కెట్‌పై పరిపూర్ణ జ్ఞానం, దీర్ఘకాలిక పెట్టుబడి వ్యూహం, సరియైన స్టాక్‌ను ఎన్నుకోవడం మొదలగు వాటి మీద ఆధారపడి ఉంటుంది. మీరు పెట్టుబడి అనునది మీ సంపాదన మొదలైన తొలినాళ్ల నుండి క్రమ పద్ధతిలో దీర్గకాలిక వ్యూహంతో మొదలు పెట్టాలి. మీరు తొలినాళ్ళ నుండే మొదలు పెడితే అనుకోకుండా జరిగే ఎలాంటి రిస్కులను ఐనా తట్టుకోగలరు. అంతే కాకుండా, ఒక్క వేళ మీరు మీ రిటైర్మెంట్ నాటికి యాభై లక్షలు సంపాదించడం మీ లక్ష్యం ఐతే మీరు మీ సంపాదన తొలినాళ్ల నుండి పెట్టుబడి మొదలు పెడితే మీ లక్ష్యం చేరుకోవడం చాలా సులభం అవుతుంది. మార్కెట్లో పెట్టుబడులు అంటే రిస్క్ అంటారు, స్థిరాస్తి, బంగారం, చివరకు మనకు అన్నం పెట్టె రైతన్న చేసే వ్యవసాయంలో కూడా ఎంతో రిస్కు ఉంది. పండించే

పంట చేతికి వచ్చే వరకు అనుక్షణం రిస్కు, వానలు లేకపోవడం, అధిక వానలు, విద్యుత్తు సమస్య, పురుగులు పట్టడం, మద్ధతు ధర మొదలగు రూపాలలో రిస్కు ఉంటుంది. ఇదే విధంగా మీరు ఏ రంగం తీసుకున్న రిస్కు అనేది తప్పకుండా ఉంటుంది.

స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులంటే ఏమిటి? అని సాధారణ పౌరుడిని ప్రశ్నిస్తే జూదం, లాటరీ, పేకాట గుర్రపు పందెం లాంటి సమాధానాలు రావచ్చు. కాని నిజానికి అది అపోహ మాత్రమే, లాటరీ, గుర్రపు పందేలు గెలవడానికి అదృష్టం కావాలి, కాని స్టాక్ మార్కెట్లో డబ్బు సంపాదించడానికి అవగాహన, మార్కెట్ రిస్కులను ముందే పసిగట్టగల కాసింత జ్ఞానం కావాలి. స్టాక్ మార్కెట్ అనేది మంచి పెట్టుబడి సాధనం, చక్కటి ప్రణాళిక ద్వారా, క్రమ పద్ధతిలో సమర్ధవంతంగా పెట్టుబడి పెడితే చట్టబద్దంగా స్టాక్ మార్కెట్‌లో సంపాదించిన సంపదను ఇంకా దేనిలోనూ సంపాదించలేము. స్టాక్ మార్కెట్ అంటే జూదం అన్న భావన విడనాడి పెట్టుబడులకు ఉపయోగమైన వేదికగా భావించాలి. కాని మీకు స్టాక్ మార్కెట్ గురించి అవగాహన లేకపోవడం, అవగాహన ఉన్నా సమయం లేకపోవడం, మరే ఇతర కారణం చేతనైన మార్కెట్‌ను నిత్యం విశ్లేశించలేకపోతే మీలాంటి వారందరూ మ్యూచవల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయవచ్చు. అనగా మీరు స్టాక్ మార్కెట్లో డైరెక్ట్‌గా ఇన్వెస్ట్ చేయకుండా మ్యూచవల్ ఫండ్స్ ద్వారా ఇన్వెస్ట్ చేస్తున్నారు. అన్నమాట.

మ్యూచవల్ ఫండ్ అంటే ఒకే ఆర్థిక లక్ష్యం కలిగి ఉన్న అనేక పెట్టుబడిదారుల పొదుపులను కూడకట్టడం కోసం ఏర్పడిన ట్రస్టు. ఒకే లక్ష్యం అనగా డబ్బును ఇన్వెస్ట్ చేయాలి దాని పై రాబడి రావాలి అని అనుకునే వారందరి దగ్గరి నుండి డబ్బును సేకరించి వివిధ పెట్టుబడి సాధనాలలో అనగా షేర్‌మార్కెట్, బాండ్స్, ప్రభుత్వ సెక్యూరిటీలు, డిబెంచర్లు, బంగారం, డెట్ పథకాలు మొదలగు వాటిలో పెట్టుబడి పెడతారు. మ్యూచవల్ అని పేరులోనే ఉన్నట్టుగా, కలిసి కట్టుగా పెట్టుబడి పెట్టడం. మ్యూచవల్ ఫండ్‌లలో పెట్టుబడి పెట్టడానికే అదనపు డబ్బు

ఉన్న వాళ్ళెవరైన, కొంచం డబ్బు అంటే కొన్ని వందల రూపాయల నుండి మొదలుకొని మీ పొదుపు సామర్థ్యానికి అనుగుణంగా మ్యూచవల్ ఫండ్‌లలో పెట్టుబడి పెట్టవచ్చు. ఈ మ్యూచవల్ ఫండ్‌లు పెట్టుబడికి సంబంధించిన వివిధ రకాల ఫండ్‌లలో మీ డబ్బును పెట్టుబడి పెట్టి మ్యూచవల్ ఫండ్ పథకాల యూనిట్లను కొంటారు. వీటిని ప్రపంచంలో కొన్ని భాగాలలో మ్యూచవల్ ఫండ్ లేదా యూనిట్ ట్రస్టు అని అంటారు.

ఎవరికి ఐతే స్టాక్ మార్కెట్ నందు అనుభవం లేదో, షేర్ల ధరలను క్రమం తప్పకుండా పరిశీలించడానికి సమయం కేటాయించలేరో, ఒకే రంగంలోని షేర్లు కొంటే నష్టపోతాం కాని, వివిధ రంగాల షేర్లు కొనడానికి అధిక డబ్బు లేదు కదా అని అనుకొనేవారు, పెట్టుబడిపై రిస్కు ఎక్కువగా తీసుకోలేని వారు, పెట్టుబడి పై అధిక రిస్కు తీసుకోగలరు కాని అనుభవం లేకపోవడం, ఇలాంటి వారందరికి మ్యూచవల్ ఫండ్ అనుకూలముగా ఉంటుంది. ఇలాంటి వారందరూ మ్యూచవల్ ఫండ్‌లో పెట్టుబడి పెడితే మార్కెట్ నిపుణులు లేదా ఫండ్ మేనేజర్లు వాటిని వివిధ మ్యూచవల్ ఫండ్ పథకాల యందు పెట్టుబడిగా పెడతారు.

ఫండ్ మేనేజర్లు పెట్టుబడిని వివిధ మ్యూచవల్ ఫండ్ పథకాలలో అనగా షేరు మార్కెట్ మొదలుకొని వివిధ రకాల పెట్టుబడి సాధనాలలో పెట్టుబడిగా పెడతారు. మీరు పెట్టుబడిగా పెట్టిన డబ్బు ఆధారంగా మీకు యూనిట్లు కేటాయిస్తారు. ఈ విధంగా పెట్టిన పెట్టుబడుల ద్వారా వచ్చిన ఆదాయంను అనగా షేర్లలో పెట్టుబడి పెడితే వచ్చే డివిడెండ్, షేరు ధర పెరగడం వలన కలిగే లాభం, ఇదే విధంగా వివిధ పథకాల ద్వారా వచ్చే ఆదాయం మరియు ఈ పథకాల వలన కలిగిన మూలధనం (కాపిటల్)లోని పెరుగుదలను మీ వద్ద గల యూనిట్‌ల ఆధారంగా మీకు పంచుతారు. లేదంటే మీరు మీ యూనిట్లను స్టాక్ మార్కెట్‌లో కూడా అమ్ముకోవచ్చు. ఈవిధంగా మ్యూచవల్ ఫండ్, సామాన్య మానవునికి బాగా అనుకూలమైన పెట్టుబడి. ఎందుకంటే, ఇది వివిధ రకాల, వృత్తిపరమైన నిపుణుల ద్వారా నిర్వహించబడుతూ, సెక్యూరిటీలలో తక్కువ ఖర్చుతో, తక్కువ పెట్టుబడితో పెట్టుబడి చేయడానికి అవకాశం కలిగిస్తుంది.




ఒక్కసారి మీరు పైన ఇవ్వబడిన చార్టు ను గమనించండి. మ్యూచవల్ ఫండ్ ఏ విధంగా పని చేస్తున్నదో తెలుస్తుంది. మ్యూచవల్ ఫండ్ మొదట ఇన్వెస్టర్స్ అనగా మీరు, మీ లాంటి వారి వద్ద నుండి వివిధ రకాల పథకాల ద్వారా సేకరించిన మీ డబ్బును ఫండ్ మేనేజర్లు వివిధ రకాల సెక్యూరిటీలలో ఇన్వెస్ట్ చేస్తారు. ఈ సెక్యూరిటీలలో ఇన్వెస్ట్ చేయడం ద్వారా కలిగిన లాభాలను మీకు మరియు మీలాగే ఇన్వెస్ట్ చేసిన వారందరికి పంచుతారు. ఈవిధంగా చేసినందుకు మ్యూచవల్ ఫండ్ లు మీ వద్ద కొంత రుసుం వసూలు చేస్తాయి.

# End of Preview.

# Rest of the book can be read @

# http://kinige.com/kbook.php?id=1872

* * *

**Read other books of Sreeniwaas @**

http://kinige.com/kbrowse.php?via=author&name=
sriniwaas&id=698